క్లుప్తంగా

అంబేడ్కర్ భవన నిర్మాణం చేపట్టాలి



వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

జ్యోతినగర్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సంక్షేమ భవన నిర్మాణం చేపట్టాలని మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకుడు దుర్గం నగేష్ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. నగేష్ మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో 20 గుంటల స్థలం కేటాయించి, రూ.కోటి నిధులతో అంబేడ్కర్ భవన నిర్మాణం చేపట్టి లైబ్రరీ సౌకర్యం కల్పించాలని మంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు లేఖ ద్వారా ఆదేశించనున్నట్లు పేర్కొన్నారు. సమతా సైనికదళ్ జిల్లా నాయకులు ముడిమడుగుల సురేశ్, చీదురు వసంతరావు, ఆనంద్, కమ్మగిరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మల్యాలలో బుధవారం నక్కలవాగు ప్రవాహంలో మామిడి కొమురయ్యకు చెందిన ఎద్దులు కొట్టుకుపోయి మృతి చెందాయి. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి రూ.10వేలు సాయం పంపించగా ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, తహసీల్దార్ సుధాకర్‌రెడ్డి గురువారం బాధిత రైతుకు గురువారం అందజేశారు. సర్పంచ్ లంక రాజేశ్వరి సదయ్య, వైస్ ఎంపీపీ శిరీష, ఏఎంసీ వైస్‌చైర్మన్ సదాశివరెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, నాయకులు నవీన్, ఆడెపు రాజు, రవి పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత



నగదు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ శ్రీనివాస్ కుమార్తె హైదరాబాద్‌లో ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉంది. దీంతో దాతల సహకారం కోరగా ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో రూ.26వేలు గురువారం కార్పొరేటర్ అయిత శివకుమార్ అందించారు. కార్యక్రమంలో సాయిబాబా ఆలయ అర్చకులు కృష్ణమోహన్, తాడిపర్తి గోపాలరావు ఆంజనేయులు, లయన్స్ క్లబ్ సభ్యుడు సాయి పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ



శ్రీధర్

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్సైగా శ్రీధర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలను స్వీకరించిన ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న కుండపోత వర్షాలతో మానేరు పరివాహక ప్రాంతాల్లోని మత్స్యకార్మికులు, రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎస్‌వోటూ జీఎం బైద్య

కమాన్‌పూర్: ఆర్జీ–3 డివిజన్ పరిధిలోని అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు (ఏఎల్‌పీ)లో ఈనెల 25న జరిగిన గని ప్రమాదంలో బూర్ల సారయ్య మృతిచెందగా మృతుడి భార్య జ్యోతికి రూ.15 లక్షల స్పెషల్ ఎక్స్‌గ్రేషియా, 90 వేల ఎక్స్‌గ్రేషియా చెక్కులను గురువారం ఎస్‌వోటూ జీఎం బైద్య, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌వోటూ బైద్య మాట్లాడుతూ.. కంపెనీ పరంగా వచ్చే బెనిఫిట్స్, డిపెండెంట్ ఉద్యోగం ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఇక్కడ డీవైపీఎం రవీందర్ రెడ్డి, ఎస్ఎస్‌వో లక్ష్మీనారాయణ, జీఎం కమిటీ సభ్యులు దేవా శ్రీనివాస్, పిట్ సెక్రటరీ దాసరి మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

జనజీవనం అస్తవ్యస్తం

- గ్రామాల్లో రాకపోకలకు అంతరాయం
- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- ఇళ్లలోకి చేరిన నీరు
- నీట మునిగిన పంటపొలాలు
- వరద బాధితులకు అల్పాహారం అందజేసిన ప్రజాప్రతినిధులు



పెద్దపల్లిరూరల్: వరదనీటిని పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ మమత



జూలపల్లి: హుస్సేన్‌మియా వాగు ఉధృతి, మునిగిన వంతెన



సుల్తానాబాద్: వరదను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ సునీత



కాల్వశ్రీరాంపూర్: మీర్జంపేటలో కూలిన ఇల్లు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్‌లోని హుస్సేన్‌మియా వాగు వంతెన స్థాయికి నీరు చేరడంతో అప్రమత్తమైన అధికారులు రాకపోకలు నిషేధించారు. దస్తగిరిపల్లి–కొత్తపల్లి, భోజన్నపేటలోని లోలెవల్ వంతెనలు ప్రమాదకరంగా మారాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి, కమిషనర్ మట్ట శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లతో కలిసి పరిస్థితిని సమీక్షించారు. పట్టణ ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో హెల్ప్‌లైన్ నెంబర్ 9988556162ను సంప్రదించాలన్నారు.

సుల్తానాబాద్: సుల్తానాబాద్‌లో బుధవారం రాత్రి, గురువారం కురిసిన వర్షానికి పలు కాలనీలు రహదారులు జలమయమయ్యాయి. అధికారులు అప్రమత్తమై జేసీబీ సహకారంతో నీటిని తొలగించారు. పూసాల రోడ్డు నడవరాకుండా ఉండడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత వెళ్లి సిబ్బందిని అప్రమత్తం చేశారు. మండలంలో 21 ఇళ్లు కూలినట్లు తహసీల్దార్ యాకన్న తెలిపారు.

జ్యోతినగర్: వరద నీటిలో మల్కాపూర్‌లో పలువురు చేపలు పట్టారు. గురువారం మల్కాపూర్ నుంచి గోదావరి వైపు వెళ్లే దారిలో ఉన్న లోలెవల్ బ్రిడ్జి కింద గోదావరి బ్యాక్ వాటర్ నీటిలో చేపల వేట కొనసాగించారు.

వరద బాధితులకు అల్పాహారం..

జ్యోతినగర్: వరద ముంపునకు గురైన రామగుండం కార్పొరేషన్ 23వ డివిజన్ ప్రజలకు ఎన్టీపీసీ సీఎస్సార్ ద్వారా భోజన ప్యాకెట్లను అందించారు. డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, తహసీల్దార్ జాహెద్ పాషా, సీఐ చంద్రశేఖర్‌గౌడ్ బాధితుల వద్దకు వెళ్లి అందించారు. పాలకుర్తి జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి అల్పాహారం అందించారు.

ఎలిగేడు: ధూళికట్ట ఊరచెరువు ప్రధానరోడ్డుపై ఉధృతంగా ప్రవహిస్తోంది.

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని దుబ్బపల్లి, కాట్నపల్లి వద్ద గల రాజీవ్ రహదారిపై వరద నీరు చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

కమాన్‌పూర్: కమాన్‌పూర్ మండల కేంద్రం నుంచి గోదావరిఖని వెళ్లే దారిలో సిద్ధిపల్లె పేంచికల్‌పేట వద్ద కాజ్‌వేలపై వరదనీరు పారుతోంది. ఆర్జీ–3 పరిధిలోని ఏఎల్‌పీ గనికి వెళ్లే దారిలో స్టీల్ వంతెనపై నుంచి బొక్కల వాగు వరద ప్రవహిస్తోంది.

ఓదెల: మండలంలో కొలనూర్ ప్రధాన రహదారిపై వర్షంనీరు ప్రవహిస్తోంది. సుల్తానాబాద్ నుంచి వయా కొలనూర్ మీదుగా కాల్వశ్రీరాంపూర్, ఓదెలకు వెళ్లే ఆర్టీసీ బస్సులు రద్దు అయ్యాయి.

గోదావరిఖనిటౌన్: గోదావరి నది ఒడ్డున ఉన్న శ్మశాన వాటిక పాక్షికంగా నీట మునిగింది. దహన సంస్కారలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

జూలపల్లి: హుస్సేన్‌మియా వాగుకు వరద పోటెత్తడంతో రాకపోకలు నిలిచిపోయాయి.

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెద్దరాతుపల్లిలో మానేరు నది సుంకరి కోటల వద్ద పోటుకమ్మి పరిసర గ్రామాల్లో నీరు చుట్టుముట్టింది. చిన్నరాతుపల్లిలో సెంచు గిరిజన కుటుంబాలను స్థానిక పాఠశాలకు తరలించారు.



పెద్దపల్లిరూరల్: మూలసాలలో కూలిన ఇల్లు



కాల్వశ్రీరాంపూర్: తారుపల్లిలో ధ్వంసమైన నక్కలవాగు కల్వర్టు



ఎలిగేడు మండలం రాములపల్లి పెద్దచెరువు మత్తడి



ఓదెల: కొలనూర్‌లో రహదారిపై ప్రవహిస్తున్న వరద



జ్యోతినగర్: అల్పాహారం అందజేస్తున్న జెడ్పీటీసీ సంధ్యారాణి



సుల్తానాబాద్: శివాలయంలోకి చేరిన వరద నీరు



కాల్వశ్రీరాంపూర్: పెగడపల్లి కల్వర్టు వద్ద వరద



కమాన్‌పూర్: అలుగు పారుతున్న గుండారం రిజర్వాయర్



పెద్దపల్లిరూరల్: రాగినేడు-కుర్మపల్లి రోడ్డుపై వరద ఉధృతి



జూలపల్లిలో వర్షానికి కూలిన ఇల్లు

సహాయక శిబిరాలను వినియోగించుకోవాలి



పర్యటిస్తున్న మేయర్ అనిల్‌కుమార్

జ్యోతినగర్: జెన్‌కో వరద నీటి ముంపునకు గురైన ప్రాంతంలో మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్ గురువారం పర్యటించారు. మోమిన్‌నగర్‌లో వరద కాలువ మరమ్మతు పనులను వెంటనే చేపట్టి బూడిద నీరు ఇళ్లలోకి రాకుండా పటిష్ట చర్యలకు అధికారులను ఆదేశించారు. మూడో డివిజన్‌లోని న్యూపోరట్‌పల్లి వరద కాలువను పరిశీలించారు. సహాయక శిబిరాలను ఏర్పాటు చేశామని వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. పర్యటనలో కారర్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, సీఐ చంద్రశేఖర్ గౌడ్, జెన్‌కో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీపీసీ సీఎస్సార్ అధికారుల సందర్శన

ఎన్టీపీసీ రామగుండం ప్రభావిత, పునరావాస ప్రాంతాలైన రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్ న్యూపోరట్‌పల్లితో పాటు ఐదో డివిజన్‌లోని నర్రాశాలపల్లె, రామయ్యపల్లె ప్రాంతాలను పరిశీలించారు.

కార్మిక సంఘాలను విస్మరిస్తున్న సింగరేణి



బహిరంగ లేఖ విడుదల చేస్తున్న నాయకులు

గోదావరిఖని: సింగరేణి సంస్థ సీఅండ్‌ఎండీ కార్మిక సంఘాలను విస్మరిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని హెచ్‌ఎంఎస్ అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ ఆరోపించారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సింగరేణి కార్పొరేట్ ఆఫీస్ చర్లపల్లి జైలుగా మారిందన్నారు. కార్మికులు, కార్మిక సంఘాల నాయకులను కలవకుండా నిబంధనలు విధిస్తున్నారన్నారు. జీఎం కార్యాలయాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొందన్నారు. సింగరేణిలో తక్షణమే ఎన్నికలు నిర్వహించి ప్రస్తుత పరిస్థితిని మార్చాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు అన్నికార్మిక సంఘాలకు గనులు, జీఎం స్థాయి, కార్పొరేట్ స్థాయి చర్చలకు పిలవాలన్నారు. సమావేశంలో నాయకులు తోట వేణు, రాం చందర్‌రావు, కుమారస్వామి, శ్రీధర్, సహదేవ్, సత్యనారాయణ, రాజమౌళి పాల్గొన్నారు.

పెద్దపల్లిలో నిలిచిన గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్



రైలు ప్రయాణికులకు అల్పాహారం అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

పెద్దపల్లిరూరల్: రైల్వేట్రాక్‌లో ఏర్పడిన అంతరాయంతో గురువారం గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ పెద్దపల్లి రైల్వేస్టేషన్‌లో నిలిచిపోయింది. ప్రయాణికులకు స్థానిక లయన్స్‌క్లబ్ ఎలైట్ సభ్యులు బిస్కట్, వాటర్ ప్యాకెట్లు అందించారు. క్లబ్ ప్రతినిధులు అశోక్‌కుమార్, భిక్షపతి, వెంకటేశ్, అతిఫ్, శ్రీనివాస్, ఇమాంఅలీ, సాయి, హర్షిత్ ఉన్నారు.

ప్రభుత్వ వైద్య శిబిరానికి స్పందన

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం సుభాష్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్య శిబిరానికి స్పందన లభించింది.రామగుండం కార్పొరేషన్ 23వ డివిజన్‌లోని తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం హాలులో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ కృపాబాయి సందర్శించారు. డాక్టర్ మాధురి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏఎన్‌ఎం సుగుణ, హెల్త్ సూపర్‌వైజర్ సమ్మయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గర్రెపల్లిలో..

సుల్తానాబాద్: సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లు శ్రీజ, ఉదయ్ అన్నారు. పట్టణంలోని స్వప్నకాలనీలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదేశాల మేరకు గురువారం గర్రెపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కాలనీల్లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. చైర్‌పర్సన్ ముత్యం సునీత, కౌన్సిలర్ రాజయ్య, హెచ్‌వీ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇళ్లలోకి నీళ్లు వచ్చినా.. పట్టించుకోని యంత్రాంగం

గోదావరిఖని: ఇళ్లలోకి వరదనీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకులు జనక్‌ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 15 రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో రామగుండం నియోజకవర్గంలో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయన్నారు. గత ఏడాది పరిస్థితి దృష్టిలో పెట్టుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన యంత్రాంగం ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆగ్రహించారు. ముందస్తు చర్యలు తీసుకుంటే ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నం అయ్యేది కాదన్నారు. ముంపునకు గురైన బాధితులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, నిర్వాసితులకు రూ.లక్ష సాయం అందించాలని డిమాండ్ చేశారు. నీట మునిగిన పొలాల రైతులకు ఎకరాకు రూ.10వేల పరిహారం అందించాలన్నారు. జిల్లా యంత్రాంగం 24 గంటలు అందుబాటులో ఉండి రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు రక్షణ చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాయకులు ధర్మపురి, లక్ష్మీపతి, సదానందం, వికాస్‌కుమార్‌యాదవ్, కృష్ణ, స్వప్న, వెంకటస్వామి, అల్లావుద్దీన్, జగన్మోహన్ పాల్గొన్నారు.

వరదనీటి మళ్లింపు



జేసీబీతో కందకం తవ్విస్తున్న కార్పొరేటర్ సతీశ్

రామగుండం: కార్పొరేషన్ 21వ డివిజన్ స్థానిక రైల్వేస్టేషన్ ఏరియాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వరద నీరు ఇళ్ల ముందు నిలవడంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం స్థానిక కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఇళ్ల ఎదుట నిలిచిన వరద నీటిని పక్కకు మళ్లించేందుకు తాత్కాలిక చర్యలు చేపట్టారు.

వరద బాధితుల కోసం హెల్ప్‌లైన్ నంబర్లు

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలో వరద బాధితుల అవసరం కోసం హెల్ప్‌లైన్ నెంబర్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత తెలిపారు. వారంరోజుల నుంచి వర్షాలు కురుస్తుండడంతో పలు కాలనీలు జలమయం అయ్యాయి. మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రం చేసన్తున్నారని, డ్రైనేజీలు మునిగిపోయినందున వాటిని జేసీబీ సాయంతో పాటు కార్మికుల సాయంతో తొలగిస్తున్నామని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మున్సిపల్ సిబ్బందికి సమాచారం తెలపడానికి హెల్ప్‌లైన్ నంబర్లు మున్సిపల్ మేనేజర్ 9502671405, శానిటరీ ఇన్‌చార్జి 8074072077, వార్డు ఆఫీసర్ 9849171306ను సంప్రదించాలని సూచించారు.

బయటకు రావొద్దు

యైటింక్లయిన్‌కాలనీ: భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ప్రజలెవరూ బయటకు రావొద్దని రామగిరి మండలం ముస్త్యాల సర్పంచ్ లావణ్య సూచించారు. గ్రామంలోని అన్ని వాడల్లో గురువారం డప్పుతో దండోరా వేసి, మైక్ ద్వారా ప్రచారం నిర్వహిస్తూ గ్రామంలో పర్యటించారు. గ్రామ ప్రజలకు పలు సూచనలు చేశారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తనకు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. నాయకులు శ్రీను, ప్రసాదరావు, తిరుపతిగౌడ్, విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

ఏరియా వర్క్‌షాప్‌లో మహిళా కార్మికుల బదిలీ

గోదావరిఖని: ఏరియా వర్క్‌షాప్‌లో మహిళా కార్మికులను బదిలీ చేస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. వర్క్‌షాప్‌లో 56మంది మహిళలు పనిచేస్తుండగా 52మందిని గురువారం ఏరియాలోని అన్ని గనులకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గనులపై మహిళా కార్మికులకు ఏర్పాట్లు చేయడం వల్ల ఆలస్యమైందని, పూర్తి ఏర్పాటు చేసిన తర్వాతే బదిలీ ప్రక్రియ పూర్తి చేశామని డీజీఎం పర్సనల్ లక్ష్మీనారాయణ తెలిపారు.

ఎమ్మార్పీఎస్‌లో చేరిక

గోదావరిఖనిటౌన్: తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు యాసర్ల తిమోతి ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన చౌరస్తాలో పలువురు పార్టీలో చేరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకుడు కొంఢ్ర శంకర్ హాజరై మాట్లాడారు. దళితుల అభ్యున్నతి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రవీణ్, మహేశ్, రేణుక, శ్వేత, శ్రీలతకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు శ్రీనివాస్, ప్రేమ్‌కుమార్, మహేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

బామ్లానాయక్‌తండాలో తీజ్ వేడుకలు



యువతులతో జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి



తీజ్ వేడుకల్లో మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

పాలకుర్తి: మండలంలోని బామ్లానాయక్‌తండాలో తీజ్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ బదావత్ రాజునాయక్ దంపతులు చీరలు పంపిణీ చేశారు. యువతులు, మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి తమ కులదేవతలకు మొక్కులు చెల్లించారు. అనంతరం యువతులు బుట్టీలు ఎత్తుకుని నృత్యాలు చేశారు. ర్యాలీగా వెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. జెడ్పీచైర్మన్ పుట్ట మధు, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, పాలకుర్తి జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి, కేశోరాం కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు సూర సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సంచార కుటుంబాలు పునరావాస కేంద్రానికి తరలింపు



మాట్లాడుతున్న తహసీల్దార్, జెడ్పీటీసీ

రామగుండం: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట గ్రామ శివారులోని చెరువు కట్ట సమీపంలో నివాసముంటున్న సంచారజాతి కుటుంబాలను పెద్దంపేటలోని పునరావాస కేంద్రానికి తరలించి వారికి భోజన వసతి కల్పించారు. బాధిత కుటుంబాలను సర్పంచ్ మేర్గు భాగ్యమ్మ, అంతర్గాం జెడ్పీటీసీ ఆముల నారాయణ, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో యాదగిరి, మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్, ఆర్ఐ రాజేందర్‌రెడ్డి పరామర్శించారు.

పరిశ్రమలతో యువతకు ఉపాధి

పెద్దపల్లిరూరల్: జిల్లాలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో పరిశ్రమల మానిటరింగ్ కమిటీ సమావేశంలో టీఎస్‌ఐపాస్ విధానం అమలవుతున్న తీరుపై ఆరా తీశారు. పరిశ్రమల ఏర్పాటుకు అందిన దరఖాస్తులకు సకాలంలో అనుమతులివ్వాలన్నారు. టిప్రైడ్ పథకం కింద మంజూరైన రెండు యూనిట్లకు రూ.7.19లక్షల రాయితీని మంజూరు చేశామని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో పరిశ్రమలశాఖ జీఎం మధుసూదనాచారి, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మధుసూదన్‌శర్మ, ఆర్టీఓ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

వర్షంలోనూ కొనసాగిన కార్మికుల దీక్ష

కాల్వశ్రీరాంపూర్: ఓ వైపు వర్షం కురుస్తున్నప్పటికీ కాల్వశ్రీరాంపూర్‌లో గురువారం పంచాయతీ కార్మికులు దీక్ష కొనసాగించారు. కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం వర్షం కారణంగా యూనియన్ నాయకులు వాయిదా వేసుకున్నారు. డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని పేర్కొన్నారు. యూనియన్ మండల అధ్యక్షుడు కలవేన గట్టయ్య, నాయకులు రాజబాబు, గౌసుద్దీన్, సంపత్, అంజి, అనసూర్య, రామస్వామి, మురళి పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉంటాం

పెద్దపల్లిరూరల్: రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందిస్తున్న ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ అన్నారు. కిసాన్ సమృద్ధి కేంద్రాలను పీఎం మోదీ వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా పెద్దపల్లిలో రైతులతో కలిసి వీక్షించారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.